www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 4 మే 2023

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

ఇంటర్మీడియట్ పరీక్షలు ఫెయిల్ అయ్యాననే అవమానంతో మండలంలోని తెలుగుగంగ కాలనీలో నివాసముంటున్న వాజిత్(18) బుధవారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఐదు సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడంతో మానసికంగా ఆందోళనకు గురయ్యాడని స్థానికులు తెలిపారు. విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వాజిత్ (ఫైల్‌ఫోటో)

విశాఖ 'ఉక్కు'ను కాపాడుకుందాం

నిరసన తెలుపుతున్న వామపక్ష, కార్మిక సంఘాల నాయకులు

నిరసనలో వామపక్ష, కార్మిక సంఘాల నాయకుల పిలుపు

ప్రజాశక్తి-కడప అర్బన్

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని దానిని కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదని వామపక్ష, కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. సిఐటియు, ఎఐటియుసి, వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం కడప పట్టణంలో బిఎస్ఎన్ఎల్, హెడ్ పోస్టాఫీసు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశభక్తి పేరు చెప్పే కేంద్ర బీజేపీ ప్రభుత్వం దక్షిణ కొరియాకు చెందిన పోస్కో, అదానీలకు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను 100 శాతం అప్పగించాలనే కుట్రకు వ్యతిరేకంగా 800 రోజులకు పైబడి ప్లాంట్ వద్ద రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి, వైసిపి మినహా అన్ని రాజకీయ పార్టీలు రెండు సార్లు బంద్ నిర్వహించాయని పేర్కొన్నారు. అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానాలు చేసినా, ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టడం దుర్మార్గమన్నారు. స్టీల్ ప్లాంట్ లాభాల్లో నడుస్తూ ఉందని చెప్పారు. గత సంవత్సరం కూడా రూ.30 కోట్ల టర్నోవర్ సాధించిందని తెలిపారు. ఇటీవల కేంద్ర మంత్రి విశాఖ సందర్శించినప్పుడు స్టీల్ ప్లాంట్ అమ్మకంపై ఉదయం ఒక మాట, సాయంత్రం మరో మాట, చివరికి కేంద్ర ప్రభుత్వం అమ్మేది అమ్మేదేనని ప్రకటించడం రాష్ట్రంలో తెలుగు ప్రజల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల సుదీర్ఘ పోరాటాన్ని కేంద్రం అపహాస్యం చేయడమేనని పేర్కొన్నారు. ఈ నిరంకుశ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మాలంటే దాని విలువ కట్టాలి, దాని కోసం కేంద్ర ప్రభుత్వం వేసిన కమిటీలను ప్లాంట్లోనికి రానివ్వలేదని చెప్పారు. 20 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ వాటాలు అమ్మాలని ప్రయత్నించినా ఇంత వరకూ ఒక్క శాతం కూడా అమ్మలేకపోయారంటే పోరాటమే కారణమన్నారు. ముడి సరుకులు కొనడానికి డబ్బులు లేవనే పేరుతో 15 నెలల నుంచి బ్లాస్ట్ ఫర్నేష్ తో సహా అనేక ముఖ్య విభాగాలను కేంద్ర ప్రభుత్వం ఆపేసిందని తెలిపారు. 30 శాతానికిపైగా ఉత్పత్తి తగ్గించిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ కుట్ర వల్ల విశాఖ స్టీలు నష్టాల్లో ముంచిందని చెప్పారు. అందుకే నూరు శాతం ఉత్పత్తి సామర్థ్యంతో విశాఖ ఉక్కు పరిశ్రమను నడపాలని డిమాండ్ చేశారు. 32 మంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకు ప్రాణ త్యాగాలకైనా తెగించి పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామనూరు శ్రీనివాసులరెడ్డి, మనోహర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు రామమోహన్, వెంకట శివ, ఎఐటియుసి జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసు బాదుల్లా, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జునరెడ్డి, కడప నగర ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకట సుబ్బయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, వామపక్ష, కార్మిక సంఘాల నాయకులు మనోహర్‌రెడ్డి, సావంత్ సుధాకర్, ఓబయ్య, నాగిరెడ్డి, గంజికుంట, బ్రహ్మం, నాగరాజు, సుబ్బరాం, శ్రీనివాసులు, మాబాషా, బాలయ్య, చిన్న ఓబులేసు, పాపిరెడ్డి, నారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, నాయుడు, నరేష్, నాగేంద్ర, ఉదయ్, పవన్, కేశవులు, నాగేంద్ర, సుబ్బరాయుడు, చైతన్య, జాన్సన్, నవీన్ కుమార్, బాలాజీ, శ్రావణ్ కుమార్, సాయితేజ్ పాల్గొన్నారు.

సంస్కరణలతో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రసాద్

ప్రజాశక్తి-కడప అర్బన్

గడచిన విద్యా సంవత్సరంలో విద్యారంగ సంస్కరణల వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకపోగా, విద్యా వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తంగా మారిందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నక్కా వెంకటేశ్వర్లు, కెఎస్.ఎస్.ప్రసాద్ విమర్శించారు. బుధవారం యుటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రణాళిక లేకుండా, హడావిడిగా ప్రవేశపెట్టిన విద్యారంగ సంస్కరణలు వల్ల కిలోమీటర్ లోపు ఉన్న ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5వ తరగతులను ఉన్నత పాఠశాలలోకి విలీనం చేశారని తెలిపారు. ఈ విద్యార్థులకు ఎలాంటి విద్య అందుతుందో పట్టించుకున్నావారు లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత పాఠశాలలో వున్న విద్యార్థులకు సబ్జెట్ టీచర్ల కొరత లేకుండా చేస్తామని చెప్పినది కూడా అమలు కాలేదని విమర్శించారు. అధ్యాపకులను నియమించకుండా హడావిడిగా ప్రవేశపెట్టిన, ప్లస్-2 పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందక పోవడం వల్ల విద్యార్థులు ఉత్తీర్ణత కాలేక సాధించలేకపోయారనేది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎస్‌సిఇఆర్‌డి, స్కూల్ ఎడ్యుకేషన్‌కి మధ్య సమన్వయం లేకపోవడం వల్ల సాధారణ సెలవులు, అకడమిక్ కేలండర్ కూడా అమలు కావడం లేదని విమర్శించారు. బైజూస్ ట్యాబు ద్వారా డిజిటల్ విద్య కంటెంట్‌కి పాఠ్యపుస్తకాలలో వున్న కంటెంటికి తేడా వల్ల విద్యార్థులు గందరగోళంలో పడుతున్నారనే వాస్తవాన్ని విద్యాశాఖ గమనించాలని కోరారు. బైజూస్ కంటెంట్ బదులుగా ఉపాధ్యాయుల చేత కృత్యాలు, వీడియో తీయించి, అదనపు బోధనా సామగ్రిగా వినియోగించాలని కోరారు. గడచిన విద్యా సంవత్సరంలో బోధనేతర కార్యక్రమాలు యాప్‌లు, యూట్యూబ్ యాప్ల చుట్టూ ఉపాధ్యాయులను తిప్పి, విద్యార్థులకు బోధన అందకుండా చేసింది విద్యాశాఖ విధానాలదే నని విమర్శించారు. విద్యాశాఖ వెకేషన్ డిపార్ట్‌మెంట్ అని వేసవిసెలవులలో కూడా వివిధ కార్యక్రమాలు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం తగదని, స్వచ్ఛందంగా ఈ పనులు చేయాలని ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. గత సంవత్సరం వేసవి సెలవులు ముగిసేలోపు బదిలీలు, ప్రమోషన్స్ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెప్పినా, ఆచరణలో ఇప్పటికే బదిలీలు, ప్రమోషన్లు నిర్వహించలేక పోయారని విమర్శించారు. ఈ వేసవి సెలవుల్లోనైనా బదిలీలు, ప్రమోషన్స్ పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. జిఒ 117ను పూర్తిగా మార్పుచేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు కోరుతూ ఉపాధ్యాయులు చేసిన ఉద్యమాలకు కేసులు పెట్టడం సరికాదని, సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పిన హామీని నెరవేర్చాలని, ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాబోవు విద్యా సంవత్సరంలోనైనా విద్యా రంగంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించ డానికి కావలసిన భౌతిక పరిస్థితులను ఏర్పరచాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉందన్నారు. ఆదిశగా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీరాజా, ఎన్.నాగమణి, కోణిశ్వరప్ప, వివిధ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

శ్రీచౌడేశ్వరి దేవి ఆలయానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

శ్రీచౌడేశ్వరిదేవి ఆలయానికి భూమిపూజ

ప్రజాశక్తి - చింతకొమ్మదిన్నె

మండలంలోని అప్పరాజుపల్లె గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయ నిర్మాణానికి బుధవారం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరు కలిసికట్టుగా ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆలయ నిర్మాణం వరద కథన పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం నగర కమిటీ అధ్యక్షులు కళ్యా సుధాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, కోశాధికారి టేకూరి సుదర్శన్, మండల శాఖ అధ్యక్షులు తోలు బందల జగదీశ్వర ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బడి గింజల వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి మడక రామాంజనేయులు, కమలాపురం నియోజకవర్గం అధ్యక్షులు కంచన శివప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గొరిగ ఉత్తయ్య, బాలకృష్ణ యాదవ్, బుసిరెడ్డిపల్లె సర్పంచ్ సుబ్బారెడ్డి, గణేష్, స్థానిక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి

కడప: కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ కోర్సులో 30 రోజులపాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని, అర్హత ఆసక్తిగల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ నారాయణరెడ్డి కోరారు. 18-45 సంవత్సరాలలోపు వయసు గల గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ మహిళలు ఈ ఉచిత శిక్షణను పొందేందుకు అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు 9440905478, 6302833546 నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు.

ఉచిత విద్యకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

కడప అర్బన్: విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం 2023-24 విద్యా సంవత్సరానికి 1వ తరగతికి ప్రయివేటు పాఠశాలల్లో ఉచితవ విద్యా ప్రవేశం కొరకు అర్హత గలవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఎంఇఒ పాలెం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో విడతకు నమోదు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. వివరాలకు మండల విద్యాశాఖ అధికారిని, కార్యాలయ సిబ్బందిని, లేదా మీ పరిధిలోని సచివాలయ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సెక్రటరీ సంప్రదించాలని తెలిపారు.

అట్టహాసంగా బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి- వల్లూరు

శ్రీ కోదండ రామస్వామి దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా రామాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అభిషేక నిర్వహించారు. బుధవారం వల్లూరు ఉన్నత పాఠశాల వద్ద వెలిసిన కోదండరామ స్వామి దశమ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఆలయ నిర్వహకుడు గుర్రంపాటి విశ్వనాథరెడ్డి బండలాగుడు పోటీల్లో ప్రారంభించారు. బండలాగుడు పోటీల్లో ఖాదర్‌ఖాన్ కోటాలు భావన ఎడ్లు మొదటి బహుమతి రూ.30 వేలు, రెండవ బహుమతి తూవ చంద్ర నాగయ్యపల్లెకు చెందిన ఎడ్లు రూ.25 వేలు, మూడో బహుమతి బి.రాజేశ్వరి సరస్వతిపేటకు చెందిన ఎడ్లకు రూ.20 వేలు, నాలుగో బహుమతి శంకర్‌రెడ్డి చిన్ననాగిరెడ్డిపల్లికు చెందిన ఎడ్లకు రూ.15 వేలు, ఐదవ బహుమతి మాదం సంపత్ కుమార్ కల్లూరుకు చెందిన ఎడ్లకు రూ.10 వేలు, ఆరవ బహుమతి మల్లికార్జునరెడ్డి వల్లూరు మండలం సీతోర్‌పల్లికి చెందిన ఎడ్లకు రూ.8 వేలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐ.వెంకటసుబ్బారెడ్డి, సురేష్ కుమార్‌రెడ్డి, డి.భాస్కర్‌రెడ్డి, ఎల్.పుల్లారెడ్డి, ఎస్.బాల్ లింగాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న విశ్వనాథ్‌రెడ్డి

వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కడప అర్బన్

గ్రామ స్థాయిలో వైద్యారోగ్య శాఖలో వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ విజయ్‌రామరాజు అన్నారు. బుధవారం కలెక్టరేట్ స్పందన హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజుతో కలిసి వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా గర్భిణుల ఆరోగ్య స్థితిపై సచివాలయ ఎఎన్ఎం, ఆశా వర్కర్, అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెండవ ప్రధాన్యతగా బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా పోషకాహార లోపం, మాల్ న్యూట్రిషన్ పిల్లలు గానీ, రక్త హీనతతో మహిళలు గానీ కనిపించకూడదన్నారు. సచివాలయ స్థాయి నుంచి మండల స్థాయి వరకు వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యాధికారులు క్రమం తప్పకుండా ప్రతిరోజు విధులకు హాజరవుతూ క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులకు సరిగా హాజరవ్వని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందే వైద్య సేవలు, వైద్యాధికారుల పనితీరు, ఆరోగ్య కేంద్రాల్లో ఓపి ల నమోదు సంఖ్యను పెంచేలా చూడాలన్నారు. గ్రామాల్లో కమ్యూనల్ డిసీజెస్ కంట్రోల్, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహించడం, సుఖ ప్రసవాలు చేయడం, ప్రణాళికా ప్రకారం ఇమ్యునైజేషన్ వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం, మాతృ, శిశు మరణాల సంఖ్యను తగ్గించడం, 104 వాహనాల షెడ్యూలు, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు, ఆరోగ్యశ్రీ పథకం అమలు, ఆయుష్మాన్ భారత్ అమలు తదితర ఆరోగ్య సేవలపై వైద్యాధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎఎన్ఎం, ఆశ, సిహెచ్ఒలతో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసుకొని ఆరోగ్య కేంద్రాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలు చేయాలని చెప్పారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డిప్యూటీ డిఎంహెచ్ఒలు, మండల నోడల్ అధికారులు వైద్యాధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

తలపడుతున్న కడప, నెల్లూరు జట్లు

నెల్లూరుపై కడప జట్టు విజయం

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏసీఏ సౌత్ జోన్ అండర్-23 వన్డే అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా బుధవారం వైయస్ రాజారెడ్డి ఏసిఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్లో నెల్లూరు జట్టుపై కడప జట్టు ఒక పరుగు తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన కడప జట్టు 46.1 ఓవర్లలో 208 పరుగులు చేసింది. ఆ జట్టులోని శ్రీనివాసులు రెడ్డి 73, వంశీకృష్ణ 53 పరుగులు చేశారు. నెల్లూరు తట్టులోని సాకేత్ రామ్ మూడు వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 209 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ కు దిగిన నెల్లూరు జట్టు 48 ఓవర్లలో 207 పరుగులకు ఆల్ అవుట్ అయి ఓటమి చెందింది. రోషన్ పవన్ కుమార్ 76, మాధవ్ 64 పరుగులు చేశారు. కడప జట్టులోని చెన్నారెడ్డి నాలుగు వికెట్లు తీసుకున్నాడు.

పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్షలపై అవగాహన

ప్రజాశక్తి - కడప

పోలీసు ఉద్యోగం వల్ల సమాజ సేవతోపాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సిఐ డి.భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీస్ రిక్రూట్మెంట్ పరీక్షల ప్రిపరేషన్‌కు సంబంధించి పలు అంశాలు తెలియజేశారు. నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాలలో బుధవారం కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో పోలీస్ రిక్రూట్మెంట్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఉన్నత విద్య వల్ల గొప్ప అవకాశాలను సాధించుకోవచ్చునని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.రమేష్, కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ డి.వీర నాగేంద్ర కుమార్, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి.రవి శేఖర్, డాక్టర్ వై.సావిత్రి, డాక్టర్ సి.నరసింహారావు, డాక్టర్ శ్రీనీత పాల్గున్నారు.

శాంతి భద్రతలను కాపాడాలని డిఎస్‌పికి వినతి

ప్రజాశక్తి - కడప

కడప డిఎస్పీగా నూతనంగా బాధితులు చేపట్టిన ఎండి.షరీఫ్‌ను కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతంరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వెన్నపూస మధురెడ్డి. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్‌టిఐ చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, మామిళ్ళ బాబు బుధవారం డిఎస్‌పి ఛాంబర్‌లో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి పూలబొకే అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలో అన్యాయాలు మితిమీరిపోతున్నాయని, వాటిని అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతి భద్రతలను కాపాడాలని కోరారు.

డిఎస్‌పి షరీఫ్‌ను సన్మానిస్తున్న నాయకులు

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - కడప

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆదేశాల మేరకు ఈ నెల ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు కడపలోని వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు స్పోర్ట్స్ స్కూల్ ప్రత్యేక అధికారి ఎస్.బాషా మోహిద్దీన్ తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో భాగంగా వైయస్సార్ స్పోర్ట్స్ స్కూల్లో ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, స్విమ్మింగ్ క్రీడాంశాల్లో అర్హులైన కోచ్ లతో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు శిక్షణ శిబిరాలు నిర్వహించబడతాయని తెలిపారు. కడప పుర ప్రజలు రిమ్స్ సమీపంలో గల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

తులసిరెడ్డిని కలిసిన చీకటి చార్లెస్

ప్రజాశక్తి - కడప

పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి (డిసిసి) అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జి డాక్టర్ ఎన్.తులసి రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ వినతిపత్రం అందజేశారు. బుధవారం తులసిరెడ్డిని చార్లెస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసిసి అధ్యక్ష పదవికి తానుకూడా పోటీలో వున్నానని, ఒక అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అనుబంధ సంఘాల మద్దతు తనకు ఉందని కూడా ఈ సందర్భంగా చీకటి చార్లెస్ తులసి రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. మీరు అవకాశం కల్పిస్తే పార్టీలో అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతం చేస్తా అని ఈ సందర్భంగా చీకటి చార్లెస్ తెలియచేశారు. కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు పాల్గొన్నారు.

హాస్టళ్లను అన్ని హంగులతో తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - కడప

ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సంక్షేమ హాస్టళ్లను అన్ని రకాల వసతులు, హంగులతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ వి.విజయ్‌రామరాజు జిల్లా సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సంక్షేమ వసతి గృహాల్లో వసతులు, సదుపాయలపై జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాంఘిక సంక్షేమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో వార్డెన్లు.. పిల్లలని సొంత బిడ్డల్లా సంరక్షించాలని, విద్యార్థుల సౌకర్యాలకు ఎలాంటి కొరత లేకుండా బాధ్యతతో సదుపాయాలను సమాకూర్చాలన్నారు. జూన్ నెలలో పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభం నాటికల్లా హాస్టళ్ల మరమ్మతులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి జయప్రకాష్, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఇడి డాక్టర్ హెచ్.వెంకట సుబ్బయ్య, మైనారిటీ కార్పొరేషన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ వి.బ్రహ్మయ్య, డిజేబుల్, మైనారిటీ సంక్షేమ శాఖా అధికారి కృష్ణ కిశోర్ తదితర పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మన్నూరు అక్బర్

'పుత్తా'తోనే గ్రామాలభివృద్ధి :'మన్నూరు'

ప్రజాశక్తి-కడప అర్బన్

గతంలో ఎవ్వరూ చేయని అభివృద్ధి 2014 నుంచి 2019లో పుత్తా నరసింహారెడ్డి అన్ని గ్రామాలు అభివృద్ధి చేశారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూరు అక్బర్ పేర్కొన్నారు. బుధవారం పాత బస్టాండ్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమలాపురం, చెన్నూర్, సికె దిన్నె, వల్లూర్, పెండ్లిమరి, వీరాపునాయునిపల్లి మండలాల ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కమలాపురం ఎమ్మెల్యేగా పుత్తా నరసింహారెడ్డిని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు నుంచి కమలాపురం వెనుక బడిన ప్రాంతం అన్నారు. ఆ ప్రాంతాన్ని చంద్రబాబు నాయుడు కృషితో ఎన్నడూ లేని విదంగా అన్ని చెరువులను, కాలువలను తయారు చేసి దశ దిశల సస్యశ్యామలం చేశారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి పుత్తా నర్సింహారెడ్డి కి రెండు కళ్ళ లాంటివని చెప్పారు. సమావేశంలో మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి నజీర్, జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి మంజూరు అహమ్మద్, రాజంపేట అబ్దుల్ సలాం పాల్గొన్నారు.

రమీదకు వైవీయూ డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ పరిశోధకులు రమీదకు విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ సహ ఆచార్యులు ఎస్.వి.సుబ్బారెడ్డి పర్యవేక్షణలో "వ్యాపార నిర్వహణ బిటి పత్తి పట్ల వినియోగదారుల ప్రవర్తన వరంగల్, పెరంబలూరు జిల్లా రైతుల మధ్య తులనాత్మక అధ్యయనం" (కన్స్యూమర్ బిహేవియర్ టు టూ వర్డ్స్ బి.టి.కాటన్ ఏ కంపారిటివ్ స్టడీ బిట్వీన్ ఫార్మర్ ఆఫ్ వరంగల్ అండ్ పెరంబలూర్ డిస్టిక") అనే అంశంపైన పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంథాన్ని విశ్వ విద్యాలయ పరీక్షల విభాగానికి సమర్పించారు. విసి ఆచార్య జింక రంగ జనార్ధన్ మార్గదర్శకం మేరకు నియమితులైన నిపుణుల బృందం, పరిశోధకులు రమీద రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ అర్హత ఉందంటూ ధృవీకరించారు. ఈ మేరకు డాక్టరేట్ ప్రొసీడింగ్స్‌ను పరీక్షల నిర్వహణాధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ఃరెడ్డి జారీ చేశారు. పరిశోధకురాలు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు. డాక్టరేట్ అందుకున్న రమీదను విసి ఆచార్య జింక రంగ జనార్ధన్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ కె.కృష్ణారెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ అధ్యాపకులు, పరిశోధక పండితులు, విద్యార్థులు అభినందించారు.

ముస్లిముల ద్రోహి సిఎం జగన్

ప్రజాశక్తి-చెన్నూరు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ముస్లిముల ద్రోహని జిల్లా తెలుగుదేశం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.ముజీర్ అహ్మద్ అన్నారు. బుధవారం చెన్నూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిములకు దుల్హన్ పథకం, రంజాన్ తోఫా లేకుండా చేసి అన్యాయం చేశాడని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వంలో ముస్లింలకు రంజాన్ తోఫా దుల్హన్ పథకం అమలు చేసి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లింలకు ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చెన్నూరు వద్ద హజ్‌హౌస్ నిర్మించి ముస్లింలకు మంచి చేశారని తెలిపారు. ఈ ప్రభుత్వం హజ్‌హౌస్‌ను నిర్లక్ష్యం చేసి దాని ఎందుకు పనికి రాకుండా చేసిందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో తగిన మూలం చెల్లించుకుంటారని హెచ్చరించారు. 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు

విద్యుత్ ఎస్ఇగా రమణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కడప



విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజినీరుగా రమణ బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఎపిఎస్‌పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్‌రావు ఉత్తరవుల మేరకు కడపలోని విద్యుత్ భవన్‌లో ఆయన బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్.రమణ తిరుపతి కన్స్ట్రక్షన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై కడప విద్యుత్ ఎస్ఇగా వచ్చారు. గతంలో కడపలో డిఇగా కూడా ఆయన పనిచేశాడు. ఎస్ఇగా బాధ్యతలు చేపట్టిన రమణను విద్యుత్ భవన్లో పనిచేసే ఇంజినీర్లు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

సమస్యలను వింటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ప్రజా సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు వారి సమస్యలను విన్నవించారు. అనంతరం ఎంపీ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ముఖ్యమంత్రి జగన్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.

12 నుంచి వేళాంగిణికి బస్సు సౌకర్యం

- ఆర్‌టిసి అసిస్టెంట్ డిపో మేనేజర్ పెద్దిరాజు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు నుండి వేళాంగిణికి బస్సు ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఆర్‌టిసి అసిస్టెంట్ డిపో మేనేజర్ పెద్దిరాజు కోరారు.

స్థానిక బస్టాండ్‌లోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జమ్మలమడుగు నుండి ఈనెల 12న సాయంత్రం 4గంటలకు బయలుదేరి వేళాంగిణికి మరుసటి రోజు ఉదయం 6గంటలకు చేరుతుందన్నారు. మళ్లీ అక్కడి నుంచి 14న మధ్యాహ్నం రెండు గంటలకు బస్సు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5గంటలకు జమ్మలమడుగు చేరుతుందన్నారు. జమ్మలమడుగు-వేళాంగిణికి రూ.2,630, జమ్మలమడుగు నుండి నాగపట్నం (నాగూరు) రూ.2,630, ప్రొద్దటూరు నుండి వేళాంగిణికి రూ.2,430, ప్రొద్దటూరు నుండి నాగపట్నం (నాగూరు) రూ.2,430, మైదుకూరు నుండి వేళాంగిణికి చార్జీ రూ.2,230, కడప-వేళాంగిణికి రూ.2,230, కడప నుండి నాగపట్నం (నాగూరు) రూ.2,230 ఛార్జీ వసూలు చేస్తారని వివరించారు.

నేడు సుంకేసులలో ఆర్‌బికె ప్రారంభం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని సుంకేసుల గ్రామంలో నూతనంగా నిర్మించిన వైయస్సార్ రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్‌ను గురువారం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రారంభించనున్నట్లు వైసిపి మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

- సుంకేసులలో మొలకల పూర్ణిమ పండగ సందర్భంగా వీరాంజనేయ స్వామి తిరుణాల మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేక విద్యుత్ దీపాలతో అలంకరించారు. బండ పందెం, రెండెద్దుల పరుగు పందెం, చిన్నపిల్లలకు పరుగు పందెం, ట్రాక్టర్ ట్రాలీతో రివర్స్ పందేలు నిర్వహిస్తున్నట్లు కోదండ రామా యువజన సంఘం, ఆలయ చైర్మన్ వెంకట సత్యనారాయణ తెలిపారు. అన్నదానంతోపాటు, ఉదయం అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఎస్‌టిఎఫ్ మండల శాఖ ఏర్పాటు

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎస్‌టిఎఫ్ మండల శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. సమావేశంలో ఎస్‌టిఎఫ్ మండలశాఖను ఎన్నికల పరిశీలకులు పాతకుంట వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఉపాధ్యాయులందరూ ఎన్నుకున్నారు. ఖాజీపేట మండల శాఖ అధ్యక్షునిగా ఎల్వి రవిశంకర్, ప్రధాన కార్యదర్శిగా శివశంకర్, ఆర్థిక కార్యదర్శిగా కటారి వెంకటేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలిగా లూసీమేరీని ఎన్నుకున్నారు. అనంతరం వెంకటసుబ్బారెడ్డి మాటాడుతూ వేసవి సెలవుల్లోనే బదిలీలు జరపాలని కోరారు. నాడు-నేడు పనులు జరిగే పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమయపాలనలో సడలింపు ఇవ్వాలని కోరారు. 58 ఏళ్ళు దాటిన ఉపాధ్యాయులకు బదిలీలో మినహాయింపు ఇవ్వాలని, జిఒ నెంబర్ 117ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డిఎస్‌సి ద్వారా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

వృద్ధులకు బాసట 'వైఎస్ఆర్ కంటి వెలుగు'

ప్రజాశక్తి - చాపాడు

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

వృద్ధులకు వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమం బాసటగా నిలుస్తుందని మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని చియ్యపాడులో బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్, కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యుడు ఎమ్మెస్ తేజ ఆధ్వర్యంలో ఉచితంగా 60 సంవత్సరాలు నిండిన అవ్వ, తాతలు 73 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 32 మందిని శస్త్రచికిత్స కోసం ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి, ప్రయివేట్ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో చేయిస్తామన్నారు. డాక్టర్ ఓబులేష్, ఎఫ్‌పిఎస్ పర్యవేక్షకులు భాస్కర్, ఎంఎల్‌హెచ్‌పి రమేష్, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

ప్రజాశక్తి - వేంపల్లె

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన బిఎ, బిఎస్‌సి, బికామ్ విభాగాల్లో ప్రవేశానికి ప్రక్రియ ప్రారంభమైందని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు తెలిపారు. స్థానికంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు అడ్మిషన్ కన్వీనర్ నాగేంద్ర 94919 47599, 62811 29818 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. కళాశాలలో చేరేందుకు విద్యార్థి సంబంధిత సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలను తీసుకరావాలని కోరారు.

బాలాపూర్ ఎడ్లకు మొదటి బహుమతి

ప్రజాశక్తి - లింగాల

మండల కేంద్రమైన లింగాలలో కోదండరామ ఆలయ పునర్నిర్మాణ సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలో తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా బాలాపూర్ గ్రామానికి చెందిన ప్రసన్నరెడ్డి ఎడ్లు మొదటి బహుమతిని గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా ఆ ఎడ్ల యజమాని రూ.80వేలు బహుమతిగా అందుకున్నారు. రెండో బహుమతిగా రూ.60వేలు అనంతపురం జిల్లా గార్లదిన్నె గ్రామానికి చెందిన రామాంజనేయులు, మూడవ బహుమతిగా రూ.50వేలు వైఎస్ఆర్ జిల్లా చదిపిరాళ్లపల్లె గ్రామానికి చెందిన గోవర్ధన్‌రెడ్డి అందుకున్నారు. నాలుగో బహుమతిగా రూ.40వేలు నంద్యాల ఎడ్లు గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలో సందడి నెలకొంది.

పందెంలో బండలాగుతున్న ఎడ్లు

వక్ఫ్ బోర్డు స్థలాలు అన్యాక్రాంతం

చైర్మన్ ఆదేశాలు బేఖాతర్.. పట్టని అధికారులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

వక్ఫ్ బోర్డు స్థలాల్లో వెలసిన అక్రమ సముదాయాలు

గత తెలుగుదేశం ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డు స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని అప్పట్లో వైసిపి నాయకులు పదేపదే విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడుతామంటూ పదే పదే చెబుతున్నప్పటికీ ఆచరణలో ఎక్కడ సాధ్యం కాలేదని తెలుస్తోంది. కేవలం ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకోవడానికి తప్ప వక్ఫ్ బోర్డు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడడం ఆచరణలో లేదనే విమర్శలున్నాయి. జమ్మలమడుగు పట్టణంలో ఉన్న వక్ఫ్ బోర్డు స్థలాలు ఇష్టానుసారంగా అక్రమాలకు గురవుతున్నప్పటికీ అటు ప్రజాప్రతినిధులు కానీ అధికార యంత్రాంగం కానీ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. తాడిపత్రి రోడ్డులో ఒక సెంటు విలువ రూ.30 లక్షలు ఉంటుంది. అలాంటి ప్రదేశాలను వక్ఫ్ బోర్డు అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్న కొందరు తమ ఇష్టానుసారం ఆ స్థలాలను లీజులకు ఇస్తూ డబ్బు ఆర్జిస్తున్నారు. ఈ వ్యవహారంపై జమ్మలమడుగులోని కొందరు ముస్లిం పెద్దలు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా దృష్టికి తీసుకెళ్లారు. ఆ సందర్భంగా ఆయన ఆ స్థలాలన్నీ పరిశీలించి, వాటిని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాలను సైతం భేఖాతరు చేస్తూ నేటి వరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్న పాపానపోలేదు. జమ్మలమడుగు ప్రాంతంలో దాదాపు 27 ఎకరాల వక్ఫ్ బోర్డు భూములున్నాయని ముస్లిం మత పెద్దలు చెబుతున్నారు. వీటిని పరిరక్షించాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. వీరి వ్యవహార శైలిని గమనించిన కొందరు వ్యక్తులు తమ పెద్దలు సంపాదించిన ఆస్థిలా భావించి వక్ఫ్ బోర్డు స్థలాలకు వారే పెత్తనం చేస్తున్నారు. జమ్మలమడుగు పట్టణంలోని తాడపత్రి రోడ్డులో ఒక సెంటు రూ.30లక్షల విలువైన స్థలాలను కాపాడుకోవడంలో వక్ఫ్ బోర్డు అధికారులు పరిరక్షించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. జమ్మలమడుగు ప్రాంతంలోని ఆ స్థలాల అన్యాక్రాంతం గురవుతుండడంతో అధికార పార్టీ ప్రజాప్రతినిధి పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం కనిపించడం లేదు. అధికార పార్టీ వైసిపి నాయకులను సైతం జిల్లా వక్ఫ్ బోర్డు అధికారులు అన్యాక్రాంతం చేస్తున్న వారికి వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంలో జిల్లా అధికారులకు ముడుపులు అందుతున్నాయని పలువురు ముస్లిం మత పెద్దలు ఆరోపిస్తున్నారు. విలువైన స్థలాలు లీజులకు ఇస్తూ వేలాది రూపాయలు జేబులో వేసుకుంటున్న వారికి వక్ఫ్ బోర్డు అధికారులు మద్దతు పలకడం ఎంతవరకు సమంజసమని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి కలుగజేసుకొని వక్ఫ్ బోర్డు స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. కలెక్టర్ స్పందించి ఆ స్థలాల విషయంలో జోక్యం చేసుకొని అవి అన్యాక్రాంతం కాకుండా చూడాలని ముస్లిం పెద్దలు కోరుతున్నారు.

విద్య, వైద్యంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి

మాట్లాడుతున్న ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

విద్య, వైద్యంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకదృష్టి పెట్టి అన్ని వసతులను సమకూరుస్తున్నారని పులివెందుల పాడా ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల ఏరియా ఆసుపత్రిలో ఆ ఆస్పత్రి అభివృద్ధి మండలి సమావేశం సూపరిండెంట్ సెల్వరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఓఎస్‌డి, పురపాలక చైర్మన్ వల్లపు వరప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓఎస్‌డి మాట్లాడుతూ పులివెందుల ఏరియా ఆస్పత్రికి సంబంధించి అన్ని రకాల వైద్య సేవలకు సంబంధించి డాక్టర్లను నియమించామన్నారు. 19మంది డాక్టర్లు రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు ఒపి (అవుట్ పేషంట్) ప్రస్తుతానికి 500 ఉందన్నారు. కాన్పుల శాతాన్ని కూడా పెంచాలన్నారు. రోగులు కూడా ప్రభుత్వ ఆస్పత్రిపై నమ్మకం ఉంచాలన్నారు. ఆ మేరకు వైద్యులు మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 54 హాస్పిటల్స్ ఉన్నాయని అందులో పదవ స్థానంలో ఉందన్నారు. గతంలో ప్రభుత్వ ఆస్పత్రి సి గ్రేడ్ వస్తున్నా.. ప్రస్తుతం అన్ని వసతులతోపాటు మెరుగైన వైద్యం అందించడంలో ముందున్నామన్నారు. అందువల్ల మనకు ఏ గ్రేడ్‌కు చేరిందని ఆయన వివరించారు. పలు పనులకు అభివృద్ధి మండలి ఎప్పుడూ సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి, నవీన్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాన రహదారి నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

సిఇకి వినతి పత్రమిస్తున్న యూనియన్ నాయకులు

దెబ్బతిన్న ప్రొద్దుటూరు-ఆర్‌టిపిపి ప్రధాన రహదారి

మండలంలోని ఆర్‌టిపిపి నుంచి ప్రొద్దుటూరుకు వెళ్ల ప్రధాన రహదారిని నిర్మించాలని ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి కోరారు. ఆ మేరకు బుధవారం ఆయన సిఇ మురళీకృష్ణకు వినతిపత్రమిచ్చారు. అనంతరం సుబ్బిరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు-ఆర్‌టిపిపి ప్రధాన రహదారి మోకాలిలోతు గుంతలతో చాలా ప్రమాదకరంగా ఉందన్నారు. ప్రొద్దుటూరు పరిసర ప్రాంత ఉద్యోగులు ఆర్‌టిపిపికి రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఆర్‌టిపిపి నుంచి అధిక లోడుతో ఫ్లైయాష్ టిప్పర్లు ప్రయాణించడం వల్ల రోడ్డు గుంతలమయమైందన్నారు. కాలనీవాసులు మార్కెట్, కళాశాలలు, ఆస్పత్రులుకు నిత్యం ప్రొద్దుటూరు వెళుతుంటారని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శేఖర్, గిరిబాబు, హమీద్, శ్రీనివాసులురెడ్డి, పుల్లారెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మురుగు సమస్య తీరేదెన్నడో..?

ప్రజాశక్తి - చాపాడు

పల్లవోలు ప్రధాన రహదారిపై నిలిచిన వర్షం నీరు

మండల పరిధిలోని పల్లవోలు గ్రామంలో మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారిపై మురుగు కాలువ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్లపై నిలుస్తోంది. ప్రయాణికులకు, గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారుతోంది. ముఖ్యంగా సచివాలయానికి వెళ్లే మార్గం వద్ద చిన్నపాటి వర్షానికి కూడా నీరు వచ్చి చేరుతోంది. మైదుకూరు-ప్రొద్దుటూరు ప్రధాన రహదారి ఏర్పాటు సమయంలో గ్రామాల వద్ద మురుగు కాలువలను ఏర్పాటు చేశారు. విశ్వనాథపురం, చాపాడు, పల్లవోలు గ్రామాల్లో కూడా మురుగు కాలువలను ఏర్పాటు చేశారు. అయితే వీటిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో వర్షపు నీరు గ్రామంలో నిలుస్తోంది. చాపాడులో కూడా మురుగు కాలువ పూర్తిగా వ్యర్థ పదార్థాలతో నిండి, నిరుపయోగంగా మారింది. పల్లవోలు గ్రామంలో గతంలో పంచాయతీ నిధులతో కాలువలో పూడికతీత చేపట్టారు. కాలువ గ్రామం చివరి వరకు ఏర్పాటు చేయకపోవడంతో కాలువలో ప్రయాణించిన నీరు రోడ్డుపైన నిలుస్తున్నది. సచివాలయం, ఆర్‌బికె, విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్వాడీలకు వెళ్లే మార్గాన వర్షపు నీరు నిలుస్తోంది. దీంతో అధికారులకు, ప్రజలకు కూడా సమస్య ఉత్పన్నమవుతోంది. అంతేకాకుండా ఈ మార్గాన అంకాలమ్మ దేవాలయం ఉండడంతో నిత్యం భక్తులు వెళుతూంటారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

హిజ్రా హాసినితో ప్రాణహాని ఉందని ఫిర్యాదు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మాట్లాడుతున్న ట్రాన్స్ జెండర్స్

తమకు హిజ్రా హాసినితో ప్రాణహాని ఉందని పులివెందుల హిజ్రాలు తెలిపారు. ఆ మేరకు బుధవారం వారు పులివెందుల పోలీస్‌స్టేషన్‌లో హాసినిపై ఫిర్యాదు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు చెందిన హాసిని రాయలసీమ హిజ్రాలకు అధ్యక్షులుగా ఉన్నారని, ప్రతినెల ఏదో ఒక కార్యక్రమమని చెప్పి రూ.5000 నగదు, బంగారు పంపించాలని డిమాండ్ చేస్తోందన్నారు. నగదు ఇవ్వకపోతే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో ఆమె పుట్టినరోజు అని ఒక్కో హిజ్రా నుంచి రూ.లక్ష నగదు డిమాండ్ చేసి కొంత మంది హిజ్రాల దగ్గర నుంచి తీసుకుందన్నారు. పులివెందులలో ఉండే తాము డబ్బు ఇవ్వకపోతే పులివెందులలో ఉండకూడదని, ఎక్కడికన్నా వెళ్లిపోవాలని, లేదంటే చంపుతామని బెదిరిస్తోందని ఆరోపించారు. తాము బిక్షాటన చేస్తూ జీవిస్తున్నామని, తమ తల్లిదండ్రులను కూడా సాకలేక ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హిజ్రా హాసిని నుండి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో చంటి, కుమారి, హిజ్రాలు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న ఇబిసి కాలనీలోని మురుగు కాలువ

మురుగు కాల్వలు.. శుభ్రం చేయకపోతే ఎలా..!

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక ముస్లిం కాలనీ, ఇబిసి కాలనీలో మురుగు కాలువలు అధ్వానంగా మారాయి. మురుగు కాలువలు పూడికతో నిండి కంపచెట్లతో దర్శనమిస్తున్నాయి. మురుగు సమస్య తలెత్తకుండా లక్షల రూపాయలు వెచ్చించి మురుగు కాలువలు నిర్మించినా ప్రయోజనం లేకుండా పోయాయని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో మురుగు సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంటుందని, కాలువలు నిర్మించిన వాటిపై పర్యవేక్షణలేక, పూడిక తీయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలన్నీ ఎక్కడికి అక్కడ నిల్వ చేరి ఉండటంతో దుర్వాసనతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ అధికారులు మురుగు కాలువలపై దృష్టి సారించి పూడిక, కంపచెట్లు తొలగించి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

YERRAGUNTLA NAGARA PANCHAYAT

'e' procurement Tender Notice No.36/GGMP/2022-23/E1, 27/MGF/2022-23/E1(2nd call) to 29/MFG/2022-23/E1 (2nd Call) & 18/2022-23/E1 (3rd Call) Dt: 02.05.2023.

GGMP (Gadapa Gadapaku Man Prabhutvam)- 2022-23, Municipal General Fund 2022-23 & 15th Finance Commission Grant-2020-21 (2nd Installment)

Est. Cost (5no. of works): 42.29 Lakhs
Bid Document Downloading Start Time : 04.05.2023 @ 10.00 AM.
Bid Document downloading end date : 12.05.2023 @ 4.00 PM.
Last Date/ Time of receipt of Tender : 12.05.2023 @ 5.00 PM.
Assistant Engineer, Contact No.8179056290.
Environmental Engineer, Contact No. 9000711415.
Deputy Executive Engineer, Contact No. 8639351316.

Sd/- Commissioner
Yerraguntla Nagara Panchayat

టిడిపి నాయకులపై అక్రమ కేసులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లె గ్రామంలో ఒక స్థల వివాదంలో టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడం సరికాదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా బుధవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ కేసులకు సంబంధించి ఇందులో అక్కడలేని వారిని కూడా పెట్టడం ఏంటని ప్రశ్నించారు. తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, తాళ్లపల్లె మైసూరారెడ్డికానీ ఆ ప్రాంతంలో ఉన్నట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామాకు సిద్ధమని తెలిపారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ప్రభుత్వ అధికారులు అక్రమ కేసులు పెడితే.. మా ప్రభుత్వం వచ్చాక న్యాయ విచారణ చేయిస్తామన్నారు. గతంలో కూడా పులివెందుల మేజిస్ట్రేట్ కాంతిమతి కూడా ఉద్యోగం నుంచి తొలగించి, ఇంటి వద్ద ఉన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు ఎన్నో ఉన్నత పదవులు పొందాల్సిన వారిని.. వారి జీవితాన్ని ఇలా అక్రమ కేసులు పెట్టి మధ్యలోనే ఇబ్బందులు పడవద్దని హితవు పలికారు. అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సర్వే ఫలితాలతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నిర్వహించిన ముందస్తు సర్వే ఫలితాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా రావడంతో అక్కడ ఆ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి తెలిపారు. స్థానికంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇండియా టుడే, సి ఓటర్ నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్‌కు 107-119, బిజెపికి 74-86, జెడిఎస్‌కు 23-35 మధ్య సీట్లు వస్తాయని తేలిందన్నారు. కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రభావంతో ఈ ఏడాది జరగబోవు రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తుందని తులసిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. 2024లో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ మిత్ర పక్షాలతో కలిసి కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ ప్రభావంతో ఎపిలో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. 1977లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినా, 1978లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడంతో ఆ ప్రభావం వల్ల 1980లో కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా అధికారంలోకి వచ్చిందని, అదే చరిత్ర 2024లో కూడా పునరావృతం అవుతుందని తులసిరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఘనంగా సంప్రోక్షణ ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని గుంతచియ్యపాడు గ్రామంలో బుధవారం రుక్మిణి వేణుగోపాలస్వామి సహిత గరుత్మంత ఉత్సవమూర్తి సంప్రోక్షణ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఉత్సవ విగ్రహాలను అందించిన రామాంజనేయరెడ్డి దంపతులు

మూడు రోజులుగా జరుగుతున్న పూజా కార్యక్రమాలు బుధవారం ప్రతిష్ట కార్యక్రమాలతో ముగిశాయి. ఉత్సవ ముగింపు సందర్భంగా గ్రామోత్సవం, వివిధ రకాల వేషాధారణలు, బండ లాగుడు పోటీలను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను అందించిన అన్నపురెడ్డి రామాంజనేయరెడ్డి, వరద రాజేశ్వరి దంపతులను, దేవాలయానికి రూ.లక్ష విరాళం అందించిన విశ్వనాథపురం గ్రామానికి చెందిన కార్తీక్‌రెడ్డిని ఆలయ నిర్వాహకులు సన్మానించారు. బండ లాగుడు పోటీలో విజేతగా నిలిచిన ఎడ్ల యజమానులకు బహుమతులు అందజేశారు.

ప్రజాధనం దుర్వినియోగం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణంలో ప్రజా ధనం దుర్వినియోగం అవుతున్నట్లు స్పష్టమవుతోందని టిడిపి ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

మాట్లాడుతున్న జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని గొప్పలు చెబుతున్న వైసిపి ప్రభుత్వం.. పట్టణంలో మాత్రం నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణంలో అంచనా వ్యయం కంటే 4.47 శాతం అదనంగా మున్సిపల్ సాధారణ నిధుల నుండి మంజూరు చేసేలా పాలకమండలి తీర్మానం చేసిందన్నారు. ఆ మేరకు కాంట్రాక్టర్‌కు కట్టబెట్టారని ఆరోపించారు. మున్సిపాలిటీలో పన్నుల రూపంలో ప్రజలు చెల్లించిన ప్రజాధనం రూ.1 కోటి 85 లక్షల 14 వేల 400 సాధారణ నిధుల నుండి ఖర్చు చేయడంపై ఆయన ప్రశ్నించారు. మార్కెట్ నిర్మాణం పనులు నాణ్యతతో జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి మార్కెట్ నిర్మాణంపై చొరవ తీసుకోవాలని సూచించారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమని, ఏమాత్రం నిర్మాణ పనులు నాణ్యతగా లేకపోతే విజిలెన్స్‌తో విచారణ జరిపిస్తామని, అవసరమైతే కోర్టుకు వెళతామని ఆయన హెచ్చరించారు.

కలమల్ల ఎస్ఐగా సంజీవరెడ్డి

ఎర్రగుంట్ల : మండలంలోని కలమల్ల ఎస్ఐగా పి.సంజీవరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ప్రొద్దుటూరు రూరల్ పోలీస్‌స్టేషన్ నుండి బదిలీపై వచ్చారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కలమల్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అంతకు ముందు విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ శివప్రసాద్ ప్రొద్దుటూరు రూరల్ పోలీస్‌స్టేషషన్‌కు బదిలీ అయ్యారు.

IN THE COURT OF THE VI ADDL. JUDGE FAMILY JUDGE AT BANGALORE
M.C.No. 134/2023

BETWEEN :
Mr.s Pavani K.Raju @ Deepu
W/o U.Masthan Raju,
Aged about 34 years,
Residing at 236,/Y, 15th Main, 3rd Block,
Rajaji Nagar, Bengaluru-560010
...Petitioner

AND
Mr. U.Masthan Raju,
S/o Late Uppalapati Narayana Raju,
Aged about 42 years,
R/at Near Anantharajupeta Railway Station,
Chalampalem Village, Obulavaripalle
Mandalapam,Kadapa Mandalam,
Kadapa District, Andhra Pradesh-516108
...Respondent

PUBLIC NOTICE

Whereas the petitioner above named has filed this petition under Section 13(1)(i-a),(i-b) of the Hindu Marriage Act 1955 seeking for Decree of Divorce.

The Petitioner is hereby given notice to appear before this Hon'ble court in person or by a pleader duly instructed on the **30/06/2023 at 11 A.M** to show cause against the Respondent, failing which the matter will be heard and determined.

Given under my hand seal of the this the 18.04.2023 day of 1

By order of Court.
Sd/- Sr. Shiristedar
Family Court, Bengaluru

Advocate for Petittioner
D.Kodhandarama Smt D.V.Sujatha and Associates,
Advocates, Office at 26 &27, Nagappa Reddy Building,Vinayak anagar 1st Cross, Devasandra Main Road,Near Krishna Theatre, K.R.Puram,Bengaluru-560036
Mail Id : kodhandarama306@gmail.com
Ph.No.9113825717